యండమూరి వీరేంద్రనాథ్

# కాసనోవా 99



# కాసనోవా 99

యండమూరి వీరేంద్రనాథ్

Kinige

KASANOVA-99

By :
YANDAMOORI VEERENDRANATH
36, U.B.I. Colony,
Road No. 3, Banjara Hills,
HYDERABAD – 500 034
Ph. 924 650 2662
yandamoori@hotmail.com
yandamoori.com

SARASWATHI VIDYA PEETAM,
Kakinada - Samalkot Road,
MADHAVAPATNAM,
E.G.Dist. (A.P.)

Publishers :
NAVASAHITHI BOOK HOUSE
Eluru Road, Near Ramamandiram,
Vijayawada - 520 002.
Ph : 0866 - 2432 885
E-mail : navasahithi@sancharnet.in

This book is digitized and brought to you by KINIGE

© Author

© Yandamoori Veerendranath

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# ప్రియమైన పాఠకులకు నమస్కారం

పాపులర్ నవలా సాహిత్యం గత ముప్పై సంవత్సరాలుగా రక రకాల మార్పు చెందుతూనే వస్తున్నది. 1950-70 మధ్య కాలంలో పాఠకుల మధ్య మానసిక సంబంధాలు, సంఘర్షణ, కథా వస్తువుగా నవలా రచన సాగితే ఆ తరువాత దశకంలో కలలూ, ఆశలూ, ఆశాభంగాలూ నవలల్లో చోటుచేసుకున్నవి. ఆ తరువాత సస్పెన్సు సాహిత్యమూ, ఇన్వెస్టిగేటివ్ నవలలూ రాజ్యమేలాయి. రాజకీయాలూ, మాఫియా కథా వస్తువుగా కూడా చాలా నవలలు వచ్చాయి.

కానీ వర్తమాన ప్రాపంచిక పరిస్థితులు ఆధారంగా కానీ, బ్రతికి వున్న (లేదా) మరణించిన నాయకుల పాత్రలు, వారి సంభాషణలూ అధారంగా తెలుగులో పాపులర్ రచనలు రాలేదు. ఇతర భాషా రచనల్లో అయితే కెన్నెడీ, కృశ్చేవ్‌లు కూడా నవలల్లో పాత్రలు అవుతారు. అమెరికా ప్రెసిడెంట్స్‌ని కూడా రచయిత తన కథలో ఉపయోగించుకుంటాడు. రష్యన్ కె.జి.బి.ని విలన్స్‌గా చిత్రీకరిస్తూ చాలా నవలలు ఇంగ్లీషులో వచ్చాయి.

ఒక ప్రళయాంతకమైన సమస్యకి, రొమాంటిక్ టచ్ ఇచ్చి గత చరిత్రనీ, ప్రముఖ నాయకుల పాత్రల్నీ, మామూలు ప్రజానీకానికి తెలీని చీకటి రాజకీయ రహస్యాల్నీ ఆధారం చేసుకుని, ఒక అద్భుతమైన ఫాంటసీగా మీ అభిమాన రచయిత యండమూరి వీరేంద్రనాథ్ వ్రాస్తున్న ఈ నవలని మీకు సమర్పిస్తున్నాం.

మాకు తెలిసినంతలో తెలుగులో ఇది ఒక ప్రయోగం. చట్టపరమైన కొన్ని సమస్యలు వున్నా (పాశ్చాత్య నవలలకి ఇలాటి చట్టపరమైన సమస్యలు లేవు) సాహసించి మేమీ ప్రయోగం చేస్తున్నాం.

దీని మీద మీ అభిప్రాయం మాకు వ్రాస్తారు కదూ!

**-ప్రకాశకులు.**

# కాసనోవా 99

## ప్రోలోగ్

**1931**

**బ్రిటీష్** సైన్యంతో భారతీయులు హోరాహోరీ పోట్లాడుతున్నారు. హిందూ – ముస్లిమ్ లందరిదీ ఒకటే ధ్యేయం. స్వాతంత్రం!

సరిగ్గా ఆ సమయంలో హైద్రాబాద్‌కి చెందిన మహమ్మద్ ఇక్బాల్‌కి ఒక ఆలోచన వచ్చింది. భారతదేశానికి గానీ స్వాతంత్రం వస్తే, ముస్లింలు అధికంగా వుండే ప్రాంతాన్ని వేరే దేశంగా విడగొట్టాలని. ఆ ఆలోచన 'మహమ్మదాలీ జిన్నా' అనే నాయకుడికి బాగా నచ్చింది.

1940లో "పాకిస్తాన్" అన్న పేరుని సృష్టించారు. భారతదేశంలో ముస్లింలకు భద్రత లేదన్న నినాదంతో స్వాతంత్ర సమయంలో బ్రిటీషర్స్ – ముస్లింలకి రెండు ప్రదేశాల్ని ఇచ్చారు. అవి తూర్పు పాకిస్తాన్, పశ్చిమ పాకిస్తాన్. రెండూ కలిపి ఒకే దేశం. మధ్యలో భారతదేశం!

స్వాతంత్ర్యం వచ్చిన ఇరవై సంవత్సరాలకి అక్కడ ఎన్నికలు జరిగాయి. అటు పశ్చిమ పాకిస్తాన్‌లో జుల్ఫికర్ ఆలీ భుట్టో – ఇటు తూర్పు పాకిస్తాన్‌లో షేక్ ముజిబూర్ రహ్మాన్ ఎన్నికల్లో నెగ్గారు. ముజిబూర్ రహ్మాన్‌కి ఎక్కువ సీట్లు లభించాయి. అయితే, ఒక బెంగాలీ ముస్లింని, పాకిస్తాన్ సింహాసనం మీద కూర్చోబెట్టడం ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌కి ఇష్టం లేకపోయింది. జుల్ఫికర్ ఆలీ భుట్టో కూడా ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో కూర్చోవడానికి ఇష్టపడలేదు.

26 మార్చి, 1971న షేక్ ముజిబూర్ రహ్మాన్‌ని అరెస్టు చేయడానికి ఆర్డర్ వేసాడు పాకిస్తాన్ ప్రెసిడెంట్. భుట్టో అతడిని సపోర్ట్ చేసాడు.

పశ్చిమ పాకిస్తాన్ – తూర్పు పాకిస్తాన్‌లు రెండూ వేర్వేరు ప్రాంతాలు. అయితే, తూర్పు పాకిస్తాన్ పశ్చిమ ప్రాంతాన్ని కంట్రోల్ చేసేది. ఒక రకంగా, ఆ ప్రాంతాన్ని భుట్టో ప్రభుత్వం అణగదొక్కి వుంచింది. ఆ ధైర్యంతోనే, భుట్టో – షేక్ ముజిబూర్ రహ్మాన్ ఎన్నిక చెల్లదని ఏకపక్షంగా ప్రకటించాడు.

అదే రోజున ఇటువైపు “బంగ్లాదేశ్”ని స్వతంత్ర రాజ్యంగా ప్రకటించాడు షేక్ ముజిబూర్ రెహ్మాన్. ప్రజలు ఎన్నుకున్న నాయకుడిగా అధికారం చేపట్టాడు. అతడిని అణచడానికి పశ్చిమ పాకిస్తాన్ సైన్యం హిమాలయాల గుండా తూర్పు పాకిస్తాన్ (బంగ్లాదేశ్) లోకి ప్రవేశించింది. అంతర్యుద్ధం (సివిల్‌వార్) ప్రారంభమైంది. ఇందిరాగాంధీ ప్రభుత్వం బంగ్లాదేశ్‌ని ప్రత్యేక దేశంగా గుర్తించింది.

వెంటనే భూటాన్ కూడా గుర్తించింది! భారత సైన్యాలు బంగ్లాదేశ్‌లో ప్రవేశించాయి. ముక్తివాహిని (బంగ్లా సైన్యం) వారికి సహాయం చేసింది.

**16 డిసెంబర్, 1971.**

తూర్పు పాకిస్తాన్ ముఖ్యపట్టణం ‘ఢాకా’. తుపాకుల మ్రోతతో దద్దరిల్లి పోతోంది. అయిదు గంటల భీకర సమరం తరువాత, భారత సైన్యపు కమాండర్–ఇన్–చీఫ్ జనరల్ మానెక్ షా, పాకిస్తాన్ సర్వ సైనికాధికారికి లొంగిపొమ్మని చివరి అవకాశం ఇచ్చాడు.

పాకిస్తాన్ సైన్యం వప్పుకోలేదు.

నాలుగు వైపుల నుంచీ భారత సైన్యం అష్టదిగ్బంధనం చేసింది. ఢాకా పట్టణాన్ని ముక్తివాహిని సాయంతో ఆక్రమించుకుంది. పశ్చిమ పాకిస్తాన్‌కీ, తూర్పు పాకిస్తాన్‌కీ 'లింకు' తెగిపోయింది. సరఫరాలు ఆగిపోయాయి. అయిదు గంటల సమరం తరువాత

పాకిస్తాన్ ఓడిపోయింది!

మిలిటరీ యుద్ధ నీతి ప్రకారం, లొంగిపోయిన సైన్యాధిపతి, గెలిచిన సైనికాధికారికి తన భుజాలమీద వున్న పతకాలనూ, నక్షత్రాలనూ తీసి అందజెయ్యాలి. ఆ ప్రొటోకాల్ అనుసరించి పాకిస్తానీ లెఫ్టినెంట్ జనరల్ – అమిర్ అబ్దుల్లా ఖాన్ నియాజి – ఉబికివచ్చే కన్నీటిని అపుకుంటూ తన పతకాలని తీసి బల్లమీద వుంచి, వప్పందం మీద సంతకం చేసాడు. సంతకం పూర్తవగానే ఇక దుఃఖం ఆపుకోలేకపోయాడు. కన్నీళ్ళు బొటబొటా రాలేయి.

అప్పుడు సమయం సాయంకాలం 4.31 అయింది.

పాకిస్తాన్ రెండుగా విడిపోయింది.

బంగ్లాదేశ్ ఆవిర్భవించింది.

* * *

తమ నుంచి బంగ్లాదేశ్‌ని విడగొట్టిన భారతదేశం పట్ల పాకిస్తాన్ పగతో రగిలిపోయింది. ఆవేశంతో ఉడికిపోయింది. కాశ్మీర్‌ని భారతదేశం నుంచి విడగొట్టే వరకూ నిద్రపోనని ప్రతిజ్ఞ చేసింది. కొన్ని దశాబ్దాలపాటు వారికి

ఆయుధాలు సప్లయి చేయడానికి, వేయి మిలియన్ డాలర్‌లు ఖర్చు పెట్టడానికీ రకరకాల పథకాలు ప్లాన్ చేసింది.

అలాటి పథకాల్లో ఒకదాని రూపకల్పన ఒక వ్యక్తి మనసులో జరిగింది! సాధారణ మానవులెవరూ ఊహించలేనంత అనూహ్యమైన ఆ పథకం అమలు జరపడానికి అయ్యే ఖర్చు.... దాదాపు వందకోట్లు! కాశ్మీర్ కోసం పాకిస్తాన్ వెచ్చించే మొత్తంతో పోల్చుకుంటే ఇది చిన్న ఖర్చే. కానీ మరో రకంగా చూస్తే–

కేవలం ఒకే ఒక వ్యక్తిని నమ్మి, ఆ వ్యక్తి భారతదేశం నుంచి కాశ్మీర్‌ని విడగొట్టగలడు అన్న నమ్మకంతో– "యాభై" సంవత్సరాల తరువాత అతడు అమలుజరపబోయే పథకం మీద నమ్మకం వుంచి, అతడి మీద వందకోట్లు ఖర్చు పెట్టడమంటే సామాన్యం కాదు.

అతడు ముస్లిమో–హిందువో–క్రిస్టియనో ఎవరికీ తెలీదు. దేశ విభజన సమయంలో వెళ్ళిపోయాడు. పాకిస్తాన్ గూఢచారి సంస్థలో అతి ముఖ్యమైన ఆ వ్యక్తిపేరు **ఫరూక్–ఓమ్–క్జేవియర్**. అందులోని మొదటి మూడు అక్షరాల్నీ కలిపి సన్నిహితులందరూ పిలిచే పేరు మాత్రం "ఫాక్స్".

**1971 డిసెంబర్, 17.**

భారత–పాకిస్తాన్ మధ్య యుద్ధ విరమణ జరిగినరోజు సాయంత్రం నాలుగింటికి–ఇస్లామాబాద్‌లో ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ అతిథి గృహానికి జనరల్ భుట్టో చేరుకున్నాడు. అతడి మొహం అవమానంతో జేవురించి వుంది. ఆ

మాటకొస్తే పాకిస్తాన్‌లో ప్రతీ పౌరుడి వదనమూ అలాగే వుంది.... కళ్ళముందే తమ దేశం రెండుగా విడిపోవడం..... దానికి ఇండియా సాయపడడం.

"దీనికి ప్రతీకారం తీర్చుకోకపోతే మాత్రం, నా పగ చల్లారదు" భుట్టో ఆవేశంగా అన్నాడు.

"ఏ విధంగా?"

"కాశ్మీర్‌ని భారత్ నుంచి విడగొట్టడానికి వెయ్యి సంవత్సరాల యుద్ధం ప్రకటించయినా సరే..." (సరీగ్గా ఇదేమాట ఇరవై రెండు సంవత్సరాల తరువాత అతడి కూతురు బేనజీర్ భుట్టో – అజాద్ కాశ్మీర్‌లో ప్రసంగిస్తూ మళ్ళీ ఉచ్చరించింది.)

"ఒక దేశపు అంతర్భాగాన్ని విడగొట్టడం అంత సులభం కాదు" అన్నాడు యాహ్యాఖాన్.

"కానీ వాళ్ళు మనవి విడగొట్టారు".

"ఆ పరిస్థితి వేరు. షేక్ ముజిబూర్ రెహ్మాన్‌ని ప్రజలు ఎన్నుకున్నారు. అతడిని మనం కాదన్నాం. దానివల్ల సివిల్ వార్ వచ్చింది".

"కాశ్మీర్‌లో కూడా అత్యధికులు ముస్లింలు. మతం – రాజకీయాన్ని మించిన అస్త్రం. 'మతాన్ని' ఆయుధంగా వుపయోగిస్తే కాశ్మీరీ ప్రజలు కూడా ఇండియా నుంచి వేర్పాటుని కోరుకుంటారు".

"కోరుకుంటే మనం ఏం చేయగలం? వారిని రెచ్చగొట్టి కాశ్మీర్‌ని స్వతంత్రం చేద్దామా? దాని కోసం కోట్లు ఖర్చు పెడదామా?"

"కాశ్మీర్ పాకిస్తాన్‌లో అంతర్భాగం".

"రెండు పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలివి! మనం చేయవలసింది ఏమిటి? పాకిస్తాన్‌లో కాశ్మీర్‌ని కలపడమా? భారత్ నించి దాన్ని విడగొట్టి స్వతంత్ర దేశం చేయడమా? రెండింటికీ చాలా తేడా వుంది. బంగ్లాదేశ్‌ని ప్రజాభీష్టం ప్రకారం స్వతంత్ర దేశం చేయడానికి భారతదేశం తోడ్పడింది. ప్రపంచ రాజ్యాల దృష్టిలో భారతదేశానికి ఈ చర్యవల్ల వచ్చే 'లాభం' ఏమీలేదు. కేవలం బంగ్లా ప్రజల కోరిక నెరవేర్చిందంతే! ఆ విధంగా ప్రపంచం దృష్టిలో భారతదేశపు ప్రతిష్ట పెరిగింది. కాని మన పరిస్థితి అలాకాదు. కాశ్మీరీ ప్రజల్ని రెచ్చగొట్టి, స్వతంత్ర పోరాటం సాగింపచేసి, దానికి మనం సాయపడితే అది వేరు. ప్రజాస్వామ్యం నిలబెట్టడానికి మనం అలా చేసామని వాదించవచ్చు. కానీ కాశ్మీర్‌ని మనలో కలుపుకోవాలంటే మాత్రం ఆ వాదన సరిపోదు. మనం స్వార్థపరులుగా చిత్రీకరించబడతాం".

"ఎవరి దృష్టిలో?"

"ప్రపంచం దృష్టిలో".

"అమెరికా మనకి సాయం చేస్తుంది. కాశ్మీర్ స్వతంత్ర దేశం అవడం అమెరికాకి ఇష్టంలేదు. అలా అయిన పక్షంలో రష్యాకి అది చాలా వుపయోగపడుతుంది. కాశ్మీర్ మనదయితే అమెరికన్ స్థావరంగా దాన్ని మార్చి రష్యాకి వ్యతిరేకంగా మిలిటరీ బేస్ చేయవచ్చు. అమెరికన్లు మన పక్షంగా వున్నప్పుడు ప్రపంచం మన పక్షమైనట్టే!"

"దట్ వుమన్ (ఇందిరాగాంధీ) భారత ప్రధానిగా వున్నంతకాలం ఇది సాధ్యపడకపోవచ్చు".

భుట్టో అతడివైపు కన్నార్పకుండా చూసాడు. మనసులో అనుకున్నాడు. "అవును.... అంతేకాదు, నువ్వు పాకిస్తాన్ ప్రెసిడెంట్‌గా వున్నంతకాలం కూడా అది సాధ్యపడదు". ఇది జరిగిన నాలుగు రోజులకి- అంటే 20 డిసెంబర్, 1971న యాహ్యాఖాన్‌ని తొలగించి భుట్టో పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయ్యాడు. నాలుగు సంవత్సరాలు గడిచాయి.

**ఆగస్ట్ 1975.**

**ఇస్లామాబాద్.**

పాకిస్తాన్ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ ఫరూక్-ఓమ్-క్జేవియర్, జుల్ఫ్ కర్ ఆలీ భుట్టోని కలుసుకున్నాడు. ఆ రోజే అతడు బంగ్లాదేశ్ నుంచి రహస్యంగా పాకిస్తాన్ వచ్చాడు.

"ఏమైంది?" ఆత్రుతగా అడిగాడు భుట్టో.

"అంతా అనుకున్నట్లే జరుగుతుంది. ఇస్లామిక్ మేజర్స్ అందరూ షేక్ ముజిబూర్ రహ్మాన్ మీద దాడి ప్రకటిస్తున్నారు. తిరుగుబాటు అంతా రహస్యంగా జరుగుతోంది. నేను వెళ్ళినపని పూర్తయింది".

"నీ మీద నాకా నమ్మకం వుంది" సంతృప్తిగా అన్నాడు భుట్టో. "నాలుగు సంవత్సరాలు... నాలుగు సుదీర్ఘమైన సంవత్సరాల పగ..."

ఫాక్స్ నవ్వేడు. భుట్టోకి రాజకీయ ప్రత్యర్థుల మీద ఎంత తీవ్రమైన 'పగ' వుంటుందో అతడికి తెలుసు. భుట్టో అన్నాడు– "ఇక కాశ్మీర్.... కాశ్మీర్ ఒకటే మిగిలింది".

"అదికూడా మన స్వంత మవుతుంది".

"కానీ అందులో ఒక్క చిక్కువుంది. ఫాక్స్! యాహ్యాఖాన్ నాలుగు సంవత్సరాల క్రితం అన్నమాటలో నిజం వున్నది. కాశ్మీర్‌ని స్వతంత్ర దేశం చేయడం సులభమైతే అయివుండవచ్చు. కానీ పాకిస్తాన్‌లో విలీనం చేయాలనుకోవడం మాత్రం చాలా కష్టం.... దాదాపు అసాధ్యం".

"దానికో మార్గం వుంది. మీరు నన్ను నమ్మితే–"

అకస్మాత్తుగా అక్కడ సూదిపడితే వినిపించేటంత నిశ్శబ్దం వ్యాపించింది. భుట్టో ఆసక్తిగా ముందుకు వంగి, "ఎలా?" అనాడు.

అప్పుడు చెప్పాడు ఫాక్స్. నాలుగు సంవత్సరాలుగా తను తయారుచేసిన పథకం ...

సేకరించిన సమాచారం... అనుసరించవలసిన మార్గం ... అంతా వివరంగా చెప్పాడు. భుట్టో లాటివాడికే వళ్ళు జలదరించింది. ఆ ప్లాన్ వింటూంటే. "ఇది సాధ్యమవుతుందంటావా?" అంతా విని చివరికి అనుమానంగా అడిగాడు.

"అవుతుంది...." ఆగి, నెమ్మదిగా ఫాక్స్ అన్నాడు. ".... మీ అందరికీ నా మీద నమ్మకం వుంటే–"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1688**

* * *

**Read other books of Yandamoori Veerendranath @**

http://kinige.com/kbrowse.php?via=author&id=355